ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 29.09.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది.
2. ఎమ్మెల్యేల ఫిరాయింపు ఆరోపణలపై ఈరోజు నుంచి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ ప్రారంభించారు. దీంతో, అసెంబ్లీ పరిసరాల్లో పలు ఆంక్షలు విధించారు.
3. సమాజంలో ప్రతి ఒక్కరికీ మరింత ప్రయోజనకరంగా , సృజనాత్మకతతో ఆధార్ ను విస్తరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యదర్శి S కృష్ణన్ అన్నారు. ఆధార్ దినోత్సవం సందర్భంగా UIDAI అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.
4. ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**స్థానిక ఎన్నికలు**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యింది. ముందుగా జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలు, తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొత్తం 5 దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారు. ఎంపీటీసీ , జడ్పీటీసీ స్థానాలకు వచ్చేనెల 23 , 27 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. వార్డు మెంబర్లు , సర్పంచ్ ఎన్నికలు వచ్చేనెల 31 , నవంబర్ 4, 8 తేదీల్లో మూడు దశల్లో జరుగుతాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ నవంబర్ 11వ తేదీన జరుగుతుందని, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన రోజే కౌంటింగ్ నిర్వహిస్తా రని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని చెప్పారు.

బైట్ ... కుముదిని

పీఎన్

**ఫిరాయింపుల విచారణ**

బీఆర్ఎస్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈరోజు విచారణ ప్రారంభించారు. తొలిరోజు ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ , కాలె యాదయ్య , గూడెం మహిపాల్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలను స్పీకర్ విచారిస్తారు. శాసనసభ భవనాల ప్రాంగణంలో ప్రత్యక్ష విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు నుంచి కొన్ని ఆంక్షలు అమల్లోకి వచ్చాయని అసెంబ్లీ కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల 6వ తేదీ వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు.

ప్రెస్ నోట్

29-09-2025

Seva Parv-15:

**PM కిసాన్ సమ్మాన్ నిధి:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా , మోదీ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిపథకంతో దేశంలో రైతులకు సాధికారత కల్పించటంపై ప్రత్యేక కథనాన్ని ఈ రోజు అందిస్తున్నాం.

(Voice Package)

మన దేశం అనాదిగా వ్యవసాయాధారితం. ఇప్పటికీ , ఎక్కువమంది ప్రజలు జీవనోపాధి కోసం సాగురంగంపైనే ఆధారపడ్డారు. అన్నదాతలు తరచుగా ఎదుర్కొనే సవాళ్ళను అర్థం చేసుకుని , నరేంద్ర మోదీ ప్రభుత్వం , ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( PM-KISAN) పథకంతో వారికి సాయం అందించటం మొదలుపెట్టింది. 2019 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్- గోరఖ్‌పూర్‌లో ఈ పథకాన్ని ప్రారంభిస్తూ, ప్రధానమంత్రి ఇలా చెప్పారు.

(Soundbyte-ప్రధానమంత్రి) https://www.youtube.com/watch?v=RqckrQW54kE
(12:23' తర్వాత)

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఇఒకటైన పీఎం-కిసాన్ పథకం కింద , ప్రతి నాలుగు నెలలకు రైతులకు 2 వేల రూపాయిలు చొప్పున ఏటా వేల రూపాయిలు , నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో అందుకుంటారు. ఈ పథకం పంట పెట్టుబడుల భారాన్ని తగ్గించింది. పథకం ప్రభావాన్ని గురించి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకనామిక్స్ అండ్ పాలసీ రీసెర్చ్ శాస్త్రవేత్త డాక్టర్ ఖేమ్‌చంద్ ఇలా చెబుతున్నారు.

(S/B-డాక్టర్ ఖేమ్‌చంద్) https://www.youtube.com/watch?v=bqtefJOJTPY&t=76s
(1:16' తర్వాత)

ఇంతవరకు PM-KISAN పథకం కింద, 21 వాయిదాలలో 3 లక్షల 90 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు రైతుల ఖాతాలకు నేరుగా అందాయి.

PM-KISAN పథకం రైతులకు సాధికారత కల్పించే ప్రయత్నం. ఆరుగాలం కష్టం చేసి దేశానికి అన్నంపెట్టే రైతన్నకు బాసటగా నిలుస్తోంది.
---MSL

**<u>రహదారి కోమటిరెడ్డి</u>**

హైదరాబాద్ - విజయవాడ (NH65) జాతీయ రహదారి 8 వరుసల విస్తరణకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 2026 ఫిబ్రవరిలో పనులు ప్రారంభం అవుతాయని రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడ డంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న రహదారుల్లో ఒకటి గా ఉందన్నారు. ఇప్పటికే 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయితే హైదరాబాద్ నుంచి

విజయవాడ కు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో గేమ్ చేంజర్ గా నిలుస్తుందన్నారు.

డెస్క్

**ఆర్టీసీ ఫండ్స్**

రాష్ట్రంలో ఆర్టీసీ ప్రయాణికుల సదుపాయల కోసం కొత్త బస్ డిపోలు నిర్మాణం , పాత బస్ స్టేషన్ల పునరుద్ధరణ, ఆధునీకరణ పనుల కోసం ప్రభుత్వం 108 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిన్న వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్న 30 బస్ స్టేషన్లు, డిపోలు అభివృద్ధి కాబోతున్నాయని తెలిపారు.

డెస్క్

**సిరిసిల్ల కిసాస్ సమ్మాన్ నిధి**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పిసరి వెంకటేష్ ఆకాశవాణితో మాట్లాడుతూ తెలిపారు.

బైట్ - పీసరి వెంకటేష్

పీటీసీ సిరిసిల్ల

**AADHAR SAMWAD:**

సమాజంలో ప్రతి ఒక్కరికీ మరింత ప్రయోజనకరంగా, సృజనాత్మకతతో ఆధార్ ను విస్తరించాలనీ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యదర్శి S కృష్ణన్ దిశా నిర్దేశం చేశారు. ఆధార్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ HICC లో జరిగిన ఆధార్ సంవాద్ లో ఆయన వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 145 కోట్లకు పైగా ఆధార్ కార్డులు దేశంలో ఉన్నాయనీ ఏటా మరో రెండు కోట్లు చేరుతున్నాయనీ , ఆధార్ వివిధ పథకాల్లోనే కాకుండా డిజిటల్ మౌలిక సదుపాయాల నెట్ వర్క్ కు అధారంగా మారిందన్నారు. ఆధార్ ధృవీకరణ గ్రామీణ ప్రాంతాలకు మరింత కీలకం గా

ఉన్నారు. అంతకు ముందు , UIDAI అద్యక్షులు నీల్ కంఠ్ మిశ్రా మాట్లాడుతూ , ఆధార్ ధ్రువీకరణలు రోజుకు పది కోట్లు దాటాయన్నారు.

---- MSL

**<u>కరీంనగర్ నవరాత్రి</u>**

కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఎనిమిదవ రోజు మూల నక్షత్రం సందర్భంగా శ్రీ మహాసరస్వతీ అవతారంలో ఈరోజు అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. ముగ్గురమ్మలను వివిధ రకాల పూలతో అందంగా అలకరించారు.

పీటీసీ కరీంనగర్

**<u>సిరిసిల్ల గరీబ్ కల్యాణ్ అన్న యోజన</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోశెట్టిపల్లి గ్రామానికి చెందిన తోట శేఖర్ ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయన్నారు.

బైట్ - తోట శేఖర్

పీటీసీ సిరిసిల్ల

**<u>వాతావరణం</u>**

ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే మూడు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఎల్లుండి ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

పీఎన్

**<u>నల్గొండ ఎస్సీ కమిషన్</u>**

నల్గొండ జిల్లా కొత్త తండాకు చెందిన ఒక యువకుడిని కులం పేరుతో దూషించి , థర్డ్ డిగ్రీ ప్రయోగించిన దామరచర్ల ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఎస్ఐ తనను కులం పేరుతో దూషించారంటూ బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య నిన్న బాధితుడు సాయి సిద్ధూ ఇంటికి వెళ్లి పరామర్శించి విచారణ జరిపారు.

పీటీసీ నల్గొండ

**<u>సిరిసిల్ల కలెక్టర్</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం.హరిత ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ కు అధికారులు స్వాగతం పలికారు. ఈ తన ఛాంబర్ లో కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ , సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి , శుభాకాంక్షలు తెలిపారు.

పీటీసీ సిరిసిల్ల

**<u>భద్రాచలం గోదావరి</u>**

భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం 44.80 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగిస్తున్నారు.

పీటీసీ భద్రాచలం